విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29,సెప్టెంబరు 2024

విప్లవ జ్యోతి భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పించిన ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం: యువతలో స్వేచ్ఛాకాంక్షని రగిల్చిన విప్లవ జ్యోతి భగత్ సింగ్ 117 జయంతి వేడుకలు నిర్వహిస్తున్న అనంతపురం ఏ ఐ వై ఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా అనంతపురం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా కేంద్రంలోనీ ఆర్ట్స్ కాలేజి వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆనంద్ కుమార్ హనుమంతు రాయుడు జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు సంతోష్ కుమార్,కుల్లాయి స్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్లకు ఉరికంబాడిన ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. అసమానతలు తొలగిపోవాలంటే సోషలిజమే మార్గమని నమ్మి, అందు కోసం యువత పోరాడాలని ఆరోజే కోరారని గుర్తు చేశారు. ఈరోజు కోట్లాది మంది సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలి కొది లేసిన పాలకులు కొద్దిమంది పెట్టుబడిదారుల సేవలో తరిస్తున్నారనీ,దేశాన్ని పట్టి పీడుస్తున్నా నిరుద్యోగం, ధరలు, పేదరికం, నిరక్షరాస్యత, ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు, మహిళలపై అఘాయిత్యాలు, దళితులపై దాడులు అంతరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని, అదే భగత్ సింగ్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అవినీతి రహిత, అసమానతలు, దోపిడీలేని సమాజం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. దేశంలో ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి పేర్కొన్నారు.షహీద్ భగత్‌సింగ్ కలలుగన్న సమ సమాజం ఈదేశంలో ఇంకా అందనంత దూరంలోనే ఉండిపోయిందని అర్థమవుతుందన్నారు. స్వాతంత్ర్య సమర వీరులు కలలుగన్న సమ సమాజాన్ని నిర్మించడానికి.. షహీద్ భగత్‌సింగ్ తాత్విక చింతనను, ఆయన ఆశయాలను కొనసాగించడమే సరైన నివాళిని యువతను కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, ధనుజయ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వంశీ, చందు, నగర అధ్యక్షు,ప్రధాన కార్యదర్శి మంజునాథ్,ఉమామహేష్, ఏఐవైఎఫ్ జిల్లానాయకులు చాందు, శ్రీనివాస్, రాజశేఖర్, సురేంద్ర,అభినవ్, సుమంత్ పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మురడి హైస్కూల్లో ఘనంగా భగత్ సింగ్ 117 జయంతినీనిర్వించారు. మురిడి గ్రామ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా కార్యవర్గ సభ్యుడు యోగేంద్ర మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రం లోనీ లహూర్ నగరంలో కిసాన్ సింగ్ విద్యావతీ లకు సెప్టెంబర్ 28 1907న జన్మించిన భగత్ సింగ్ వీరు ముందు నుంచే స్వతంత్ర ఉద్యమంలో కుటుంబం మొత్తం పాల్గొనేవారు వారిని చూస్తూ పెరిగిన వ్యక్తి భగత్ సింగ్ జలియన్వాలాబాగ్ ఉదంతాన్ని చూసి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అనేక రకాల ఉద్యమాలు నిర్వహించి ఈ దేశంలో ఆంగ్లేయులను తరిమి కొట్టడంలో యువత పాత్ర ఉండాలని వారిని చైతన్యపరిచి అతిపెద్ద ఉద్యమాలు నిర్వహించారు. చివరకు పార్లమెంట్లో పొగబాంబులు వేస్తూ బ్రిటిష్ ప్రభుత్వానికి పట్టుబడి అతను ఆంగ్లేయుల పోలీస్ చంపడాన్ని భగత్ అంగీకరించడంతో అతనితోపాటు రాజ్ గురు సుఖ్ దేవ్ లను కూడా ఉరితీశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అలు పెరుగని పోరాటాన్ని ఉద్యమాన్ని రూపొందించిన భగత్ ఎప్పుడూ కూడా బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రాణభిక్ష పెట్టమని అడిగిన దాకాలాలు లేవు తన జైల్లో ఉన్నప్పుడు జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం ఊరి కంబాన్ని ఎగతాళి చేస్తాం నేను మరణించిన రేపటి రోజున ఎర్ర పూల వనంలో పువ్వులై పుస్తాను అని చెప్పిన కొన్ని మాటలను ఈరోజుకు నెమరు వేసుకుంటూ ఆయన ఆశయాలను సాధించకుంటు ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలతో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ముందుకు వెళుతుందని అన్నీ మురిడి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: సయ్యద్ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు ఆవుల మనోహర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శికలుగోడు అంజినేయులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ పేరును వినగానే ప్రతిభారతీయుడు రోమాలు నిక్కబడుచుకుంటా యన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయులలో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరతమాత ముద్దుబిడ్డ, భారతదేశం స్వాతంత్రం విముక్తికై తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దివి కేగిన నిప్పు కణిక ,సహిత్ భగత్ సింగ్ అని కొనియాడారు.పంజాబ్ రాష్ట్రంలోని కత్తర్ కలాన్ ప్రాంతంలో 28సెప్టెంబర్ 1907న కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించాడన్నారు. భగత్‌సింగ్ అప్పటికే అతని కుటుంబ సభ్యులు స్వతంత్ర పోరాటంలో ఉన్నారన్నారు.జలియన్వాలాబాగ్ దురాంతం జరిగింది 13 ఏళ్ల భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడన్నారు.. భగత్ రాజ్ గురు సుఖదేవులకు ఉరి శిక్ష పడింది. అయినప్పటికీ 20 ఏళ్ల వయసులోని ఉరిశిక్ష పడుతుందని తెలిసిన భగత్ చేసిన సాహసం అసమాన్యం ఇప్పటి యువత,రాజకీయ నాయకులు, భగత్‌సింగ్‌ని ఖచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయనకు ఘనమైన జోహార్లు అర్పించారు. తాలూకా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులుగా నివాళులర్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐవైఎఫ్ తాలూకా కార్యవర్గ సభ్యుడు నవీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అభి, భాను, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శికి ఘనస్వాగతం పలికిన నేతలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణ శివారులో గుత్తి కోట రైల్వే స్టేషన్ వద్ద సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు స్థానిక సీపీఐ నాయకులు పట్టణ కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి మధు సూ దన్ సీపీఐసీనియర్ నాయకులు సూ ర్యనారాయణ రెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్,జెవివి నాయకులు వెంకటరామిరెడ్డి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తి రుమల లడ్డు వివాదంపై కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై రాజకీయం చేయొద్దని, తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధించిన అధికారులు లడ్డుపై స్పష్టత ఇవ్వనున్నారు కుల మతాలను వాడుకోవద్దని ఆయన స్పష్టం చేశారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు అమలు పరచాలి

విశాలాంధ్ర-గుత్తి/గుంతకల్లు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్వతంత్ర సమర యోధులు యువకిశోరం సర్దార్ భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూటౌన్ సీఐ మ స్తాన్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి వినోద్, వెంకట్‌నాయక్, ఉపాధ్యాయురాలు జ్యోతిపాల్గొన్నారు. అనం తరం మాట్లాడుతూ భగత్‌సింగ్ చిన్నవయస్సులోనే దేశం కో సం ప్రాణత్యాగం చేసిన మహనీయులని, ఉరితీస్తుండగా చిరునవ్వుతోనవ్వి ఉరితాడును పూలమాలగా ధరించారన్నారు. ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు యూటీజింగ్ ర్యాగింగ్ ను అరికట్టాలని విద్యార్థులకు అవగాహన రావాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వరంలో ఆవాహన సదస్సును నిర్వహించారు.మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా 77 సంవత్సరాలు వచ్చినప్పటికీ నేటికీ సమాజంలో మహిళల రక్షణ లేని పరిస్థితి దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ నిజంగా మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు అగత్యాలు పైన మాట్లాడే రాజకీయ నాయకత్వం లేకపోవడం చాలా సిగ్గుచేటు 1947 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కూడా మహిళలకు రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా భగత్ సింగ్ వారసులు నేటి యువతి యువకులు వాళ్ళ రోడ్లమీద వస్తున్నారే గాని రాజకీయ పార్టీ నాయకత్వం మాత్రం నోరు మెదపడం లేదు బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలో వచ్చిన గాని మహిళలకు రక్షణ లేని పరిస్థితి మహిళలకు రక్షణ కల్పించని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే కాబట్టి ప్రభుత్వాలు ఆలోచించి దేశంలో ఉన్నటువంటి మహిళలకు రక్షణ కల్పించాలి అదేవిధంగా మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలుపరచాలని కోరారు.అదేవిధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో అందరు చదివి మంచి స్థాయిలో ఎదగాలను విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి రోహిత్, శివమణి పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ పట్టణ కార్యవర్గ సభ్యులు శమీర్ పట్టణ నాయకులు మస్తాన్ అనిల్, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సర్వేయర్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల నూతన సర్వేయర్ గా స్టీఫెన్ వరకుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కనగానపల్లి మండల సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా శింగనమల మండల సర్వేయర్‌గా బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు,రైతులకు, అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం సచివాలయ సర్వేయర్లు పుష్ప గుచ్ఛాలతో శాలువాలతో సర్వేయర్‌ను ఘనంగా ఆహ్వానించి, సన్మానించారు.

పోషణ మాసం ఆరోగ్య రక్షణే లక్ష్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాగించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి అన్నారు. శనివారం విడపనకల్లు మండలం చీకలగురికిలో అంగన్వాడి కేంద్రం-2లో పోషక మాసోత్సవల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరి ఆరోగ్య సమస్యలు దరిచేరవ న్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు.కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారని పోషణ విషయంలో తగిన శ్రద్ధచూపడం లేదని ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు ఆట పాటలు, మాతృ పోషణ, తక్కువ బరువు, ఎత్తు, పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన పోషకాహారం, తదితర ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు ఎం. శారద, జి. వరలక్ష్మి, హేమలత వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన డీజిహెచ్ఎస్ఎస్ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ని శనివారం ఎస్పీ కార్యాలయంలో దళిత గిరిజన హక్కుల సంఘం సంస్థ వ్యవస్థాపకులు గోపాల్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గృహ నిర్మాణ లబ్ధిదారుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుత్తి: మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గుత్తి మునిసిపాలిటీ పరిధి నేమతాబాదు లేఅవుట్‌లో హౌసింగ్ నిర్మాణాలపై అవగాహన కార్యక్రమం కమీషనర్ జబ్బార్ మియా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇల్లు మన ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు ద్వారా గుత్తి మునిసిపాలిటీలో 4 లే అవుట్ల పరిసర ప్రాంతాల్లో ఆగిన హౌసింగ్ నిర్మాణాలు పున:ప్రారంభించేందుకు లబ్దిదారులందరు తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ , అనంతపురం వారి ఆదేశాల మేరకు మార్చి 2025 నాటికి పెండింగ్ లో లే అవుట్ల లో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా హౌసింగ్ సిబ్బంది, అమినిటీస్ సెక్రెటరీలు, అడ్మిన్ సెక్రెటరీలు, వెల్ఫేర్ సెక్రెటరీలు సహకారం అందిస్తారన్నారు. లబ్దిదారులో మహిళా సంఘం రికార్డుల ప్రకారం లబ్దిదారులు చెల్లింపు బట్టి 35000 /- రూ.లోన్ ద్వారా సదుపాయమును కూడా మెప్మా అధికారుల కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదావకాశానన్ని ఇళ్ళనిర్మాణ లబ్దిదారులందరు వినియోగించాలని కోరారు.ఎం.పి.డి.ఓ శివాజీ రెడ్డి, తాసిల్దార్ దాసరి ఓబులేసు, స్పెషల్ ఆఫీసర్ కల్యాణి, హౌసింగ్ ఏ.ఈ యస్.సూర్యనారాయణ, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా అధికారులు సుమనదుర్గ, సురేఖ, మెప్మా ఆర్.పి లు, మహిళా సంఘాల సభ్యులు , హౌసింగ్ లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉజ్వల భవితకు జేఎన్టీయూ పునాది..!

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవితకు పునాది జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం అని ఇన్చార్జ్ ఉప కులపతి ఆచార్య హెచ్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. శనివారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియంలో ఫ్రెషెస్ డే వేడుకలకు హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ చదువుల తల్లి నిలయంలో అన్నదమ్ముల.. ఐక్యమత్యంగా, బోధన, పరిశోధాత్మక అధ్యాయనం చేపట్టి విజయ శిఖరాలను అధిరోహించాలన్నారు.ఎప్పటికప్పుడు కొత్త విషయాల మీద పరిశోధనలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. సరికొత్త టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని,సేవాగుణం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయాన్ని నిత్య అన్వేషణగా చేపట్టి సమాజ అభ్యున్నతకు తోడ్పాటును అందించాలన్నారు. ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో విద్యార్థులు ఉద్యోగార్జనే ధ్యేయంగా కాకుండా ఉద్యోగాలను కల్పించే వ్యక్తులుగా రూపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు.

గురుకులాల్లో ఉడకని అన్నం.. కుళ్ళిన కూరగాయలు

విశాలాంధ్ర-శింగనమల: బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు, పాఠశాలను కలియతిరిగి విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకొ నివంట రూమును పరిశీలించారు. ఉడకని అన్నం కుళ్ళిన కూరగాయలతోవంటలను చూసిన ఎమ్మెల్యే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యం చేసిన అధికారులను ఉపేక్షించేది లేదని ఆగ్రహించారు,ప్రిన్సిపల్ విజయలక్ష్మి పనితీరుపై మండిపడ్డారు. విద్యార్థినుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని తల్లిదండ్రుల కమిటీలో కూడా తనకు సంబంధించిన వారినే నియమించు కొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రిన్సిపాల్‌పై ధ్వజమెత్తారు. నిత్యవసర సరుకులు పురుగులు పట్టడంతో, విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ విజయలక్ష్మినిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దాతలు సహాయం చేసిన నిధులను కూడా, నాడు నేడు పనులలోకి చూపించి బిల్లులు డ్రా చేశారని రికార్డుల తనిఖీలో గుర్తించినామని, ఈ విషయాలపై ఎమ్మెల్యే ఆరాతీ యడంతో పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటివేసే ప్రయత్నం చేస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు,కూలి పనులు చేసుకుంటూ, వ్యవసాయ కూలీలుగా జీవనం గడుపుతున్నటువంటి పేద విద్యార్థుల తల్లిదండ్రులు, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుం దని నమ్మకంతో విద్యార్థులను తల్లిదండ్రులు అంబేద్కర్ గురుకులంలో వదిలిపెడితే వారి పట్ల ప్రిన్సిపల్ విజయలక్ష్మి నిర్లక్ష్యం చేయడం సమంజసంకాదని మండిపడ్డారు, పాఠశాలలో వంట గదిని పరిశీలించగా ఎండిపోయిన ఆకుకూరలు,నాసిరకం కూరగాయలు,చిన్న సైజు కోడిగుడ్లు చూసి ఎమ్మెల్యే శ్రావణి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతలేని భోజనాలు పెడుతున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో నాటడానికి తెచ్చిన మొక్కలు ఎండి పోయి ఉండటంతో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పాఠశాల సిబ్బంది పై నిప్పులు చెరిగారు. పాఠశాలలోని బయలు ప్రాంతంలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి ఉండడంతో హాస్టల్ భవనంలోకి పాములు,విష కీటకాలు వస్తున్నాయి వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.హాస్టల్ లోని టాయిలెట్స్ లో కనీసం తలుపులకు గొళ్లాలుకూడ లేవని, విద్యార్థినులకు వేడి నీళ్ల అందించే వాటర్ గీజర్ పని చేయకపోవడంతో చలి కాలంలో విద్యార్థుల పరిస్థితి ఏంటని? ప్రిన్సిపాల్ పై మండిపడ్డారు,విద్యార్థినులకు ఇచ్చే మందులు,శానిటరీ కిట్లు కాలం చెల్లినవి ఎందుకు వాడుతున్నారని, 7 నెలల నుండి ఆయాలకు,స్వీపర్లకు జీతాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నాడు నేడు లో 3 లక్షల రూపాయలు ప్రిన్సిపాల్ చేతివాటం ప్రదర్శించారని , ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేరెంట్ కమిటీలో సంతకాలు లేకుండా, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలో ఉన్నటువంటి చైర్మన్ పనులు చేయడానికి అనుమతులు లేకపోయినప్పటికీ ఆ పనులు చైర్మన్ తోనే చేపించి, తప్పుడు లెక్కలు చూపించి డబ్బులు స్వాహా చేసినట్టు,గుర్తించామన్నారు. స్కూల్లో నిర్వహిస్తున్నటువంటి రిజిస్టర్లు రికార్డులు అన్నీ స్వాధీనం చేసుకొని బుక్కరాయసముద్రం తాహసిల్దార్, ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, ఎంఐవో ,రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రిన్సిపాల్ పై శాఖపరమైన,చర్యలు తీసుకోవడానికి, జిల్లా కలెక్టర్ కి, సంబంధిత డిసిఓ కి, విజయవాడ సెక్రటరీ కార్యాలయానికి, నివేదికలు పంపాలని,ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పనితీరుపై విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

విజయవంతంగా ముగిసిన నియోజకవర్గ స్థాయి పోటీలు

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విజయవంతంగా ముగిసిన నియోజకవర్గ స్థాయి పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మండల స్థాయిలో ఎంపికైన ఎస్జీఎఫ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంజి లక్ష్మీదేవి హాజరయ్యారు. రాప్తాడు క్రీడలకు పుట్టినిల్లు లాంటిదని కానీ మండల, నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన క్రీడా మైదానం మండల కేంద్రంలో లేకపోవడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. మైదానం ఏర్పాటుచేయడానికి ఎమ్మెల్యే పరిటాల సునీత గారితో చర్చించామన్నారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ క్రీడలలో అత్యున్నత నైపుణ్యము కనబరిచిన క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవుతారని కాబట్టి వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ బి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు జరుగుతున్నాయని ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాప్తాడు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సర్పంచ్ తిరుపాల్ వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడలను ప్రారంభించారు. కబడ్డీ సెలక్టర్లుగా సునీత, నారాయణరెడ్డి, ఖో ఖో క్రీడలో నాగరత్న, చిట్రా ఆదినారాయణ, వాలీబాల్ క్రీడలో సిరాజ్, ముస్తఫా వ్యవహరించారు. నియోజకవర్గం క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరగబోయే క్రీడా పోటీలలో రాప్తాడు నియోజకవర్గం తరపున పాల్గొంటారని పాఠశాల పిడి ఎస్.కేశవ మూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పిడిలు రవితేజరెడ్డి,నాగమణి, నాగవేణి,సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీ ఉపసంహరించాలి

ప్రభుత్వమే మద్యం విక్రయించాలి...చర్చా వేదికలో వక్తలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 1 నుంచి ప్రవేశ పెట్టనున్న నూతన మద్యం పాలసీని ఉపసంహరించి తక్కువ ధరకే నాణ్యమైన మద్యం పాత విధానాన్ని కొనసాగించాలని పలు మహిళ సంఘాలు,కార్మిక సంఘాలు నేతలు వక్తలు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ మద్యం ఆదాయ వనరా ప్రజా సంక్షేమమా అనే అంశంపై పలు మహిళా సంఘాల ఆద్వర్యంలో చర్చ వేదిక నిర్వహించారు. శనివారం ఎన్జీవోహంలో నిర్వహించిన చర్చా వేదికకు ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి(సిపిఐ) ప్రసాద్, ప్రగతి శీల మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఐద్వ జిల్లా అధ్యక్షురాలు గత ప్రభుత్వం మద్య నిషేధం పేరుతో అధిక ధరలకు మద్యం విక్రయించినప్పటికీ మద్యపానం వయసున్నవారు మద్యం తాగడం మానలేదని అధిక ధరలకు కొనుగోలు చేసి మరి మద్యం తాగారని తెలిపారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్ మాట్లాడుతూ బడి గుడి జనావాసాల మధ్య మద్యం షాపులు నిర్వహించరాదని కోరారు. ఒకరికి ఒకరోజు మాత్రమే మద్యం విక్రయిస్తామని అది ఆధార్ కార్డు నిబంధనతో మద్యం జరపాలని కోరారు. యువత మద్య పానానికి బానిసలై పెడదోవ పడుతున్నారన్నారు.మద్యపానానికి వైద్యుల సైతం బానిసలై రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆపరేషన్లు చేయాలంటే మద్యం సేవించి మరి చేసే డాక్టర్లు ఎందరో సమాజంలో ఉన్నారని ఇది సమాజానికి సిగ్గుచేటన్నారు. చర్చా వేదిక సందర్భంగా వక్తలు పలు తీర్మానాలు చేశారు.

హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం ఉదయం జిల్లా పర్యటనకు వచ్చిన ఏపీ హైకోర్టు జడ్జ్ జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డిని జిల్లాకలెక్టర్ డా. వినోద్ కుమార్.వి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ శ్యామ్ సుందర్ , జిల్లా ఎస్పీ పి.జగదీష్ , శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో శనివారం పలు ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరల యొక్క బిల్లులను ఇన్వాయిస్‌లు,అమ్ముతున్న ధరలను పరిశీలించారు. షాపులలోని కొన్ని నమూనాలను పరీక్షల నిమిత్తము ల్యాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ప్రకారమే ఎరువులు పురుగు మందులు అమ్మకాలు చేయాలని నకిలీ మందులు ఎరువులు విత్తనాలు అమ్మకాలు చేయడం, అధికధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని తెలిపారు.

బీసీ బాలుర వసతిగృహం తనిఖీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: స్థానిక బీసీ బాలుర వసతి గృహాన్ని కళ్యాణదుర్గం అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి గంగాద్రి శనివారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వార్డెన్ కుళాయిస్వామి వివరించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కానివ్వకుండా కాపాడుకుంటాం...!

అక్టోబర్ 1 నుంచి 3 వరకు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సీఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఏ ఐ కె ఎస్ యూ జిల్లా కార్యదర్శి నాగరాజు లు డిమాండ్ చేశారు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని శనివారం స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షతన కార్మిక,రైతు,విద్యార్థి,యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మకై ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడానికి వేగవంతం చేసిందన్నారు. 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదలచేయాలన్నారు. ఉక్కు పరిశ్రమను నష్టాలలోకి నెట్టడానికి ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ఉక్కు పరిశ్రమను దారాదత్తం చేస్తూ వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి పోరాటాలతో సాధించుకున్న పరిశ్రమను కాపాడుకోవాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను “స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎస్ ఏ ఐ ఎల్)” లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉందని ప్రచారం చేస్తూ ఇంకో వైపు 4,290 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని చెప్పిన టీడీపి ,జనసేన ఎన్డీఏ కూటమి పార్టీలు వారి మాట నిలుబెట్టుకోవాలన్నారు,దీనికి నిరసనగా అక్టోబర్ 1 న విద్యార్థి,యువజన సంఘాలు,అక్టోబర్ 2 న కార్మిక సంఘాలు,అక్టోబర్ 3 న రైతు సంఘాలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ రెప్స్ రాష్ట్ర నాయకులు రాజమోహన్,ఏఐటీయూసీ నగర అధ్యక్షులు చిరంజీవి,జిల్లా ఉపాధ్యక్షులు నాగవేణి,రాజు,సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హనుమంతు,కుళ్ళాయిస్వామి,ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, వీరేంద్ర,పట్టణ పేదల సంఘం అధ్యక్షులు వీరనారప్ప,రైతు కూలీ సంఘం కృష్ణా తదితరులు పాల్గొన్నారు. విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి జిల్లా కమిటీ ఎన్నిక కన్వీనర్:-రాజారెడ్డి(ఏఐటీయూసీ) కోకన్వీనర్లు:-నాగేంద్ర కుమార్(సీఐటీయూ),ఏసురత్నం (ఎఫ్ఐటీయు) సభ్యులు:-మల్లికార్జున(రైతు సంఘం), చంద్రశేఖర్ రెడ్డి(రైతు సంఘం),నాగరాజు(ఏఐకేఎంఎస్),రాజేష్ గౌడ్(ఏఐటీయూసీ), వెంకటనారాయణ (సీఐటీయూ), సురేష్(ఎఫ్ఐటియు),చంద్రశేఖర్(ఏఐఎఫ్‌టియు), శేఖర్(ఏఐయుటియుసి), కుళ్ళాయిస్వామి(ఏఐఎస్ఎఫ్), పరమేష్(ఎస్ఎఫ్ఐ), నరేష్(ఎన్ఎస్‌యూఐ), వీరేంద్ర (పిడిఎస్‌యు), సంతోష్(ఏఐవైఎఫ్), బాల కృష్ణ (డిఐవైఎఫ్),హరిణి(యూత్ కాంగ్రెస్),వేమన(ఏ ఐ ఎస్ ఏ),సూర్యనారాయణ(రాడ్ బెండర్స్ యూనియన్), కృష్ణా(రైతు కూలీ సంఘం) సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 29, సెప్టెంబరు 2024

ఆర్డబ్ల్యాఎస్ కార్మికుల జీతాలు చెల్లించి..తాగునీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలో తాగునీటి సరఫరాలో భాగంగా ప్రభుత్వ విభాగంలో పనిచేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకు 13 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించి రెండు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివా సులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి కార్మికులకు రావాల్సిన ఏడు నెలల జీతాలు ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకు రావాల్సిన 13 నెలల జీతాలు చెల్లించాలని గత నెల 22 తేదీ నుంచి సుమారు నెలరోజుల పాటు సత్య సాయి వాటర్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన విషయం విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో పది రోజుల కిందట రాష్ట్ర ప్రభుత్వము సత్యసాయి వాటర్ కార్మికుల జీతాల కోసం 30 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో కార్మికులు సమ్మెను విరమించి విధుల్లో చేరడం జరిగిందని తెలిపారు, కాగా అధికారులు సత్య సాయి కార్మికులకు మాత్రమే జీతాలు చెల్లించి, ప్రభుత్వ విభాగంలో పనిచేస్తున్న ఆర్ డబ్ల్యు ఎస్ కార్మికులకు మాత్రం నేటికీ జీతాలు ఇవ్వకపోవడంతో వారు శుక్రవారం అర్ధరాత్రి నుంచి సమ్మెబాట పట్టి తద్వారా వారు శనివారం వారు పని చేసే పంప్ హౌస్ వద్ద నిరసన కూడా వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు, దీంతో తాగునీటి సమస్య మళ్లీ మొదలవడంతో ఇప్పటికే గత రెండు నెలలుగా తాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల ప్రజలు తిరిగి ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో తాగునీటి సమస్యను పరిష్కరించే వారే లేరా అని మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సిపిఐ నాయకులు శ్రీనివాసులు సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, కనుక సంబంధిత ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకు రావాల్సిన 13నెలలు జీతాలు చెల్లించేలా తక్షణమే చర్యలు తీసుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. లేనిపక్షంలో త్వరలోనే మండల ప్రజలతో కలిసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఎన్డీఏ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు ధర్నా

కమిషనర్ మల్లికార్జున వద్దంటూ నినాదాలు
మంత్రి సత్తి కుమార్ యాదవ్ కారును అడ్డుకున్న టిడిపి శ్రేణులు
పోలీసులు జోక్యం చేసుకోవడంతో వెనుతిరిగిన మంత్రి, కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్డీఏ కూటమిలో నాడు విభేదాలు బట్టబయలు కావడంతో టీడీపీ శ్రేణులు ఎన్డీఏ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం జరుగుతున్న సందర్భంలో అకస్మాత్తుగా టిడిపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి గంటల కొలది నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, మహేష్ చౌదరి, ఫణికుమార్, నాగురు హుస్సేన్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఎన్నో అవకతవకలకు పాల్పడ్డాడని, మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని వారు మండిపడ్డారు. వైసీపీకి అనుకూలంగా ఉండే మంత్రి మల్లికార్జున ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి ధర్మవరంకి ఎలా బదిలీ వేస్తారని వారు మండి పడ్డారు. మున్సిపల్ కమిషనర్ గోబ్యాక్. మున్సిపల్ కమిషనర్ డౌన్ డౌన్, మంత్రి డౌన్ డౌన్ అన్న నినాదాలు మారుమోగాయి. దాదాపు గంటల కొలది రోడ్డులో వివిధ వాహనాలు నిలబడిపోయి, ట్రాఫిక్కుకు పూర్తి అంతరాయం కలిగింది. తదుపరి డిఎస్పి శ్రీనివాసులు మరింత పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకొని, వారిని సర్దుబాటు చేసే ప్రయత్నం విఫలం కావడంతో, విధి లేని పరిస్థితుల్లో మంత్రి సత్య కుమార్ యాదవ్ను కమిషనర్ మల్లికార్జున ను వాహనాలలో తరలించడం జరిగింది. కమిషనర్ను తప్పనిసరిగా మంత్రి, ప్రభుత్వము జోక్యం చేసుకొని అతనిని వెంటనే బదిలీ చేయాలని, లేనియెడల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి సనత్, కత్తుల బాబ్జి, కిరోసిన్ పోతులయ్య, ఫణి కుమార్ లతోపాటు వందలాదిమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తనిఖీ చేశారు. గోదాములకు, గదులకు వేసిన సీళ్లను తెరిపించి పరిశీలించారు. అనంతరం సీళ్ల వేయించారు.ఎన్నికల్లో వినియోగించనవి, రిజర్వులో ఉంచిన ఈవిఎంలను తరలించేందుకు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయాలని ఆర్డిఓను కలెక్టర్ ఆదేశించారు.ఈవిఎం గోదాముల ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో వెంకటశివరామి రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు డిప్యూటీ ఎమ్మార్వో మైనావుద్దీన్, టిడిపి, సిపిఐ, సిపిఎం, బిజెపి, వైసీపీపార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీటి బకెట్లోకి పడి చిన్నారి మృతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్.ఎస్.గుండ్లు గ్రామంలోని సింధు, జయరామిరెడ్డి దంపతుల కుమార్తె మోక్షిత్ అనే చిన్నారి ఉదయం తల్లి ఇంట్లో భోజనం చేస్తుండగా చిన్నారి బయటికి వచ్చి ఆటలు ఆడుకొంటు నిల్వ ఉంచిన నీటిబక్కెట్లో పడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. హుటా హుటిన తల్లిదండ్రులు బంధువులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు తెలియజేశారు.

కోడిపందెపు రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల పరిధిలోని ధూపంపల్లి గ్రామ సరిహద్దుల్లో కోడిపందాలు ఆడుతున్న సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ కృష్ణమూర్తి శనివారం తెలిపారు.ఈ దాడుల్లో చెన్నే కొత్తపల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి, నాగరాజు, ముత్యాలు, ధర్మవరానికి చెందిన రాఘవేంద్ర రాజు అనే వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.23,500 ల నగదు, 6 పందెపు కోళ్లు, 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. దాడిలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులకు వేచి ఉండు గది ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ:పెనుకొండ సబ్ జైల్ వద్ద ఖైదీలను పరామర్శిం చడానికి వచ్చు సందర్శకుల కోసమని నూతనంగా గదిని నిర్మించారు. శుక్రవారం ఆ గదిని జిల్లా సబ్ జైలు అధికారి అనిల్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సందర్శకులకు వచ్చువారు ఎండకు వర్షానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నూతనంగా గదిని నిర్మించి వారు సందర్శించే వేళ్లే వరకు గదిలో ఉండవచ్చునని తెలిపారు. అనంతరం సబ్ జైలు నందు పలు రికార్డులు పరిశీలించారు.కార్యక్రమంలో పెనుకొండ సబ్ జైలు అధికారి అజ్గార్ హుస్సేన్,సబ్‌జైల్ పోలీసులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఆదర్శపాఠశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-అగళి : మడకశిర లో ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలో ఆదర్శ పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జాఫర్ పీడీ నారాయణ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-17 బాలురు విభాగంలో జావిలీన్‌త్రో బాల్‌లో శ్రీనాథ్, చెస్‌లో ధనుష్, కబడ్డీలో హృదయచంద్ర, నందీష్, వాలీబాల్‌లో హృదయచంద్ర, నందన్, అథ్లెటిక్స్ 3 కె రన్లో సూర్యానాయక్, షాట్ పుట్ శ్రీనాథ్ అండర్ 14 విభాగంలో షాట్ పుట్ లో యస్వంత్, బాడ్మింటన్ లో జయంత్, బాలికలలో కబడ్డీ లో మేఘన, యశస్విని, సుధ ఎంపికైనట్లు వారు తెలిపారు.ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు అలాగే ఇదే స్ఫూర్తితో జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అక్టోబర్ 1, 4, తేదీల్లో అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వారు పాల్గొంటారని పిడి నారాయణస్వామి తెలిపారు.

ఎస్ఐగా నరేంద్ర బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-లేపాక్షి : సాధారణ బదిలీల్లో భాగంగా లేపాక్షి పోలీస్ స్టేషన్లో యస్ఐ నరేంద్ర శనివారం ఉదయం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇతను పుట్టపర్తి పోలీస్ స్టేషన్ నుండి బదిలిపై లేపాక్షికి వచ్చారు. ఆయనకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం తో పాటు మరి కొంతమంది ఆయనకు స్వాగతం పలికారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : స్థానిక సాంఘిక సంక్షేమ బిసి సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు శనివారం ఆ రెండు వసతి గృహాలను స్థానిక పిహెచ్సి వైద్యురాలు ముని చంద్రిక సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి విచారించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులు, రక్తహీనతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, అతిసారం, జ్వరం, దగ్గు, పడిశం, గజ్జి తామర, కంటి జబ్బులు పై విచారించారు. వంటగది భోజన వివరాలను స్నానపు గదులను టాయిలెట్స్ లను పరిశీలించారు. విద్యార్థులకు సూచి శుభ్రమైన పౌష్టిక ఆహారం అందించాలని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించారు. పలువురు విద్యార్థులకు కంటి జబ్బుల పై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏదేని అనారోగ్యం పరిస్థితులు ఏర్పడినప్పుడు మీ హాస్టళ్లకు అతి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. సిహెచ్ఓ నగేష్, వార్డెన్ కుర్షిద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక రేగాటిపల్లి రోడ్డులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా కళాశాల నందు వ్యాస రచన పోటీలను నిర్వహించారు.కార్యక్రమం ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి,కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా కళాశాల నందు తమ జీవితంలో తాము విలువనిచ్చే అత్యంత విలువైన వస్తువు అనే అంశం మీద వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు గాంధీ జయంతి నాడు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్.ఎస్.ఎస్. పీవో హర్షవర్ధన్, కళాశాల ఏవో రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధ రైతుపై దాడికి పాల్పడిన సీఐపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: పామిడిలో వృద్ధ రైతుపై దాడికి పాల్పడిన సీఐ యుగంధర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేమనారాయణ, మహదేవలు డిమాండ్ చేశారు. శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ అన్నదాతలపై ప్రభుత్వ అధికారులు పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం మాని రైతాంగం పట్ల వినయ విధేయతలు చూపించాలని ఢిల్లీలోనైనా రైతులపై దాడులు గల్లీలోనా రైతులపై దాడులు రైతులపై దాడులు చేయడానికి పోలీసులు పేటెంట్ తెచ్చుకున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్యసాయి జిల్లా సమితి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

చేనేత వస్త్రాలపై హిందీలో నేసిన వైనం

విశాలాంధ్ర-ధర్మవరం: హిందీ పక్షం సందర్భంగా శనివారం అధికారిక భాష హిందీ గర్వాన్ని వ్యక్తం చేస్తూ చేనేత వస్త్రాలపై నేసిన నినాదాన్ని న్యూఢిల్లీలోని డెవలప్మెంట్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో కేంద్రహ్యాండ్లు మినిస్టర్ గిరిరాజ్‌సింగ్, అభివృద్ధి కమిషనర్ చేనేత, ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగిందని ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ నాగరాజు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందేశాన్ని విజయవాడలోని చేనేత సేవా కేంద్రం వారి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లోని డిజైనర్ నాగరాజుగా తాను చేయడం ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. డిజైనర్ నాగరాజుగా తాను కళాకారుడునని, ఈ హిందీ పక్షం ద్వారా స్వచ్ఛమైన పట్టు బంగారు జెరిపోగులను ఉపయోగించి పట్టు వస్త్రంపై చేతితోనే చేయడం జరిగిందని తెలిపారు. ఈ వస్త్రమునందు హిందీ దేశ గర్వం అనే నినాదం, భారత రాజముద్ర, ఇతర డిజైన్లు పట్టు వస్త్రమునందు వచ్చే విధంగా చేనేత మగ్గము నందు తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వస్త్రాన్ని తయారు చేయుటలో సురేంద్రబాబు రాఘవ అను చేనేత కార్మికుల సహాయ సహకారాలు కూడా తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.

అనఅధికార లే ఔట్ లను రెగ్యులైజేషన్ చేసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలోని అనధికార లే ఔట్‌లను రెగ్యులర్ రైజ్ చేసుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.ముత్యాలచెరువు గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 86లో 50 ఎకరాల్లో 4 ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి మైను 202లో అనుమతి లేకుండా లే ఔట్ వేయడంతో చాలా మంది ప్లాట్లు కొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుక రాగ వెంటనే స్పందించిన ఆయన వెంటనే రియల్ ఎస్టేట్ వ్యాపారి మైనుకు ఫోన్ చేసి 15రోజులోపు ప్లాట్లు కొన్నవారికి న్యాయం చెయ్యాలని ఆయన సూచించారు. అనంతరం మున్సిపాలిటీలోని కుటాగుళ్ల సమీపంలో 5ఎకరాలలో 24.58కోట్లతో సీ వేజ్ ట్రీట్మెంట్ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో మున్సివల్ కమిషనర్ కిరణ్ కుమార్, బీజేవైఎం నాయకులు కేశవ రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పుట్టపర్తి: మహిళా శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ వద్ధతిలో ఉద్యోగుల నియామము కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి తెలిపారు. శనివారం నాగమల్లేశ్వరి ఓ ప్రకటన విడుదల చేస్తూ బాలసదనము, దర్మవరం మరియు హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా నందు ఖాళీగా వున్న ఉద్యోగముల నియామకము కొరకు దిగువ అనుబందములో ఇవ్వబడిన నిర్ణీత ప్రోపార్మలో ప్రకటన వెలువడిన తేదీ నుండి 7రోజులలోగా (ఆదివారం సెలవు పోను) అనగా అక్టోబర్ 1 నుండి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కింద నిర్దేశించిన అర్హులైన మహిళ అభ్యర్తులనుండి దరఖాస్తు స్వీకరించబడును. గడువు ముగిసిన పిమ్మట ఎట్టి పరిస్థితిల్లోను దరఖాస్తులు స్వీకరించబడవన్నారు.అర్హులైన అభ్యర్థులు ఈ ఉద్యోగముల దరఖాస్తులు చేసుకొనవచ్చునన్నారు .దరఖాస్తులు సంబందిత ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కార్యాలయంలో అందజేయవలనన్నారు.ఈవెబ్సైట్ ద్వారా అప్లికేషన్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

ఖాళీల వివరాలు: స్టోర్‌కీపర్‌కం అకౌంటెంట్-2, కుక్-1, ఎడ్యుకేటర్ (పార్ట్ టైం)-2,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్ (పార్ట్ టైం)-4, పిటి ఇన్స్ట్రక్టర్ కం యోగా టీచర్ (పార్ట్ టైం) -2, హౌస్ కీపర్ -2, హెల్పర్ కం నైట్ వాచ్మెన్-1 పైన తెలిపిన ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

విద్యార్థి సంఘాల తీరుపై మంత్రికి ఫిర్యాదు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు వైద్య ఆరోగ్య శాఖామంత్రిని కలసి తమ తమ పాఠశాలలో ముఖ్యంగా విద్యార్థి సంఘ నాయకులమని చెప్పి విద్యార్థులు కాని వారు అనగా కొంతమంది ఎటువంటి రెగ్యులర్ విద్యను అభ్యసించ కుండా వివాహము జరిగి పిల్లలు కలిగి ఉన్నప్పటికీ వారు దూరవిద్య కోర్సులను చేస్తూ తామే సంఘాలను నెలకొల్పుకొని వివిధ కారణాలను చూపుతూ డబ్బులను డిమాండ్ చేయడం జరుగుతోందని, అటువంటి వారిపై చర్యలు గైకొనాలని కోరుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యాలు పాఠశాలలను సక్రమంగా నడుపుకోవడానికి, ఇతరత్రా నిత్య విద్యాభోధన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుండక భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యలు నుండి మాకు రక్షణ కల్పించాలని వారు తెలిపారు. డీఎస్పీ అర్బన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లను కలిసి వినతి పత్రాన్ని సమర్పించగా వారు సానుకూలంగా స్పందించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల యొక్క కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఆలయంలో వైసీపీ నాయకులు పూజలు

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు: తిరుపతి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదం విషయంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో వైసిపి అధిష్టానం పిలుపు మేరకు స్థానిక వైసీపీ నాయకులు మండల కన్వీనర్ రాజునాయుడు ఆధ్వర్యంలో శ్రీ అంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేదల సొంతింటి కల నిజం చేస్తాం - ఎమ్మెల్యే పల్లె సింధూర

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టి, బిసి, మైనార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, పేదల సొంతింటి కలలు నిజం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సి పాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో లేఅవుట్ గృహ నిర్మాణాల లబ్ధిదారుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటనారాయణ, కమిషనర్ ప్రహల్లాద, డిఈ వెంకటనారాయణ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 16701 ఇల్లు మంజూరు కాగా ఇందులో 2528 ఇల్లు పూర్తి చేయలేదన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన క్రింద 1347 ఇల్లు మంజూరు కాగా కేవలం 140 పునాదులకే పరిమితమయ్యాయి అన్నారు. ఇప్పటివరకు పైకప్పు వరకు నిర్మించిన లబ్ధిదారులు వచ్చే నెలలోపు పూర్తి చేసుకోవాలన్నారు. మిగిలినవి 2025 మార్చిలోపు పూర్తి చేసుకోవాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. గృహ నిర్మాణ శాఖ నుంచి ఎలాంటి బిల్లులు పెండింగ్ లేకుండా ఆ శాఖ అధికారులు వెంటనే ఇస్తారని, త్వరగతిన ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. లేఅవుట్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్లు రామాంజనేయులు, విజయ కుమార్, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, మాజీ ఎంపీపీలు శ్రీరామ్ రెడ్డి, రాములమ్మ, నాయకులు సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రోజురోజుకు పెరుగుతున్న ఎముకల సంబంధిత వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకొని సకాలంలో వైద్యం చేయించుకుంటే ఎముకల సంబంధించిన వ్యాధులు పూర్తిగా నయమవుతాయని బెంగళూరు సాగర్ హాస్పిటల్ కి చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ రఫిక్ తెలిపారు. స్థానిక అరిగల పోతన్న హాస్పిటల్‌లో జనరల్ సర్జన్ డా. గణేష్ ఆధ్వర్యంలో సాగర్ హాస్పిటల్ సంయుక్తంగా ఎముకల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రఫిక్ మాట్లాడుతూ రోజురోజుకు మనం తీసుకునే ఆహారంలో కల్తీలవల్ల , ఎముకలలో పట్టుత్వం లేక త్వరగా ఎముకలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని, ప్రమాదాలు జరిగిన వెంటనే గుర్తింపు కలిగిన ఆర్థోపెడిక్ వైద్యుల వద్ద చికిత్స చేయించుకోవాలని కొంతమంది అవగాహన లేక నాటు వైద్యం ద్వారా ఎముకలకు చికిత్స చేయించుకోవడం వల్ల తిరిగి సంబంధిత వ్యాధి పునరావృతమాయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. అనంతరం 100 మందికి ఉచిత వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలతో పాటు, సూచనలు అందజేశారు.

గొట్లూరులో పర్యావరణ పరిరక్షణ నిర్వహణ ర్యాలి

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా హి సే వా ప్రచార కార్యక్రమం-ఐదో రోజు భాగంగార్యాలీ నిర్వహించారు.ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గొట్లూరులో పర్యావరణ పరిరక్షణ మరియు నిర్వహణ-ర్యాలీ చేపట్టారు. అనంతరం గొట్లూరు గ్రామ సచివాలయ పరిసరాలు శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిధిగా గొట్లూరు పంచాయతీ కార్యదర్శి పి.గణేష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిపాల్,డా.కె. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా లో భాగం గా గ్రామంలో సేవచేసే అవకాశం లభించిందని ప్రతీఒక్కరు పర్యావరణ ని పరిరక్షించాలని, 'స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో సెప్టెంబర్ 17-అక్టోబర్ 2 వరకు భారత ప్రభుత్వం కార్యక్రమాలు ఉంటాయన్నారు. డా.ఎస్. షమీవుల్లా, డాక్టర్ బి. గోపాల్ నాయక్, బి. ఆనంద్, వై. తాహిర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో ధర్మవరం విద్యార్థిని సత్త బరిలో దిగితే మెడల్ సాధించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయస్థాయి పోటీల్లో ధర్మవరం విద్యార్థిని సత్తాబరిలో దిగితే మెడల్ సాధించడమే లక్ష్యం అవుతుందని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వి ఎన్ కే ఇండోర్ స్టేడియం తిరుసూర్ కేరళలో కండెక్ట్ చేసిన జాతీయస్థాయి జూడో కేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ ఛాంపియన్షిప్లో సౌత్ ఇండియా చెన్నైలో ఈనెల 12,13, 14 తేదీల్లో జరిగిన జూడో సెలక్షన్స్ లో ధర్మవరం జూడో క్లబ్ కొత్తపేట మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న కురుబ గవ్వల యువ సంధ్యా గోల్డ్ మెడల్ సాధించి, నేషనల్ లో కేరళలో 22, 23, 24 తేదీలలో జూడో కే లో ఇండియా ఉమెన్స్ నేషనల్ వీ ఎన్ కె ఇండోర్ స్టేడియం లో తిరుసూర్ కేరళ లో విద్యార్థిని మైనస్ 28 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి మన ఆంధ్రప్రదేశ్ కు ఎంతో గర్వకారణంగా మెడల్ సాధించడం, మన సత్యసాయి జిల్లా, ధర్మవరం కు మంచి గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. తదుపరి కొత్తపేట మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో నుంచి కొత్తపేట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలతో పాటు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎంఈఓ రాజేశ్వరి మేడం తో పాటు ఎంఈఓ గోపాల్ నాయక్ సర్ స్కూల్ హెచ్‌ఎం మేరీ వర కుమారి మేడం తో పాటు స్కూల్ ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లితండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని పిల్లలను ఎంఈఓ లు ఆశీర్వదించారు. కృషి పట్టుదల ఉంటే నేటి సమాజంలో దేనినైనను విజయవంతం చేయవచ్చునని జూడో క్లబ్ కోచ్ ఇనాయత్ బాషా తెలియజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదగాలని, వాళ్ళ లక్ష్యం ఒలంపిక్స్ మెడల్ సాధించేవరకు పోరాడు వలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మేరీ వర కుమారి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పుట్టపర్తిరోడ్‌లో పార్కు వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు వారిని ఘనంగా సన్మానించారు. స్మశాన వాటిక ఏర్పాటుకు పుట్టపర్తి రోడ్డులో స్థలాన్ని కేటాయించినందుకు వారికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ఆ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరించామన్నారు. త్వరలోనే ఇందులో పనులను ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పార్కును కూడా అన్ని విధాల అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు శివప్రసాద్, రఘుపతి, ఆర్ నాగేంద్ర, వెంగప్ప, రాఘవ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దాతలు సహకారంతో ఆలయాభివృద్ధి

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: చిలమత్తూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి దాతల సహకారంతో దేవాలయం నిర్మిస్తున్నారు. స్థానికులు ఎవరికి తోచినంత వారి సహకారంతో దేవాలయం పూర్తి చేయడానికి ముందుకు వస్తున్న దాతలు ఇందులో భాగంగా దాదాపు తొమ్మిది చదరాలు గ్రానైట్ రూ. 40వేలకుపై మొత్తంలో గ్రానైట్ అందజేసిన చిన్నన్నపల్లి కి చెందిన రమేష్ రెడ్డి, చిలమత్తూరు గ్రామానికి చెందిన తలారి నరేంద్ర అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించారు. దాతలకు దేవాదాయ కమిటీ వాళ్ళు అడగానే సహకరించడంతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన దేవాదాయ కమిటీ.

బాలయ్య సారూ.. మా గోడు వినేదేవరూ..!

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: గత సార్వత్రిక ఎన్నికలలో హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడుసార్లు ముచ్చటగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు.100 రోజుల పరిపాలనలో అరకొరగా అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉంది. ఎమ్మెల్యే బాలయ్య స్థానికంగా లేకపోవడంతో ప్రజలు,తమ సమస్యలు బాలకృష్ణకు నేరుగా చెప్పే పరిస్థితి లేకపోయింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ సమస్య చెప్పాలన్న పిఏలకు చెప్పాలే తప్పా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకపోయింది. అదే స్థానిక ఎమ్మెల్యేగా ఉండింటే ప్రజలు వారి సమస్యల పట్ల నేరుగా వినిపించే అవకాశం ఉండేది. 100 రోజుల్లో ఎమ్మెల్యే పరిపాలనలో నాలుగు సార్లు పర్యటిం చారు.పలుచోట్ల తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు.వీటి ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రెండు అన్నా క్యాంటీన్లు ప్రారంభించారు. హిందూపురానికి రూ.100 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమని ప్రణాళిక పంపినట్లు సమాచారం. ఈవిషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖముగా ఉన్నట్లు చర్చ జోరుగా సాగుతోంది. మరో వైపు బాలయ్య తరచూ నియోజకవర్గానికి రాకపోవడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడుతున్నాయి. అధికారులు నాయకుల మాట వినడం లేదు. ప్రతి చిన్నపనికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులతో సంప్రదించాల్సిందే లేదంటే ఫైల్ ముందుకు కదలని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడంతో ఇసుక మట్టి మాఫియా తదితరములు యదేచ్ఛగా కొనసాగుతు న్నాయి.చెరువులు, నదుల్లో లోతైన గుంతలు పెట్టి కమర్షియల్‌గా దోచేస్తున్నారు. మరోవైపు ఇసుకను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నరని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి బాలయ్య సారూ హిందూపురం నియోజకవర్గం పైన ప్రత్యేక దృష్టి పెట్టి నాయకులను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ప్రజలు కోరుతున్నారు.

శ్రీ గౌడ చంద్ర మారెమ్మ దేవాలయం
నాచేపల్లి (గ్రా), గుడిబండ (మం)
శ్రీ సత్యసాయి జిల్లా
e-Procurement Tender
NIT NO. TID-78022(31)331/2023-HDPT, Dt: 11/06/2024
ముఖమండపం నిర్మాణము కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు www.apeprocurement.gov.in వెబ్ సైట్ ను చూడగలరు.
ఇట్లు
ధర్మకర్త

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 29, సెప్టెంబరు 2024

చేనేత కార్మికులు తీసుకొన్న ముద్ర స్కీమ్ క్రింద రుణాలపై మార్జిమని తెలియజేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలోని చేనేత కార్మికులు తీసుకొన్న ముద్ర స్కీమ్ క్రింద రుణాలపై మార్జిమని తెలియజేయాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డికి శనివారం ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీరాములు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో యస్.బి.ఐ. బ్యాంకుల బ్రాంచుల ద్వారా పలు ప్రాంతాలలో చేనేత కార్మికులు ముద్ర స్కీమ్ క్రింద ఒక్కొక్కరు 1 లక్ష 25 వేల రూపాయలు ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యస్.బి.ఐ) ద్వారా రుణములు తీసుకోవడం జరిగింది అన్నారు. ఇప్పటి దాదాపు 2 సం?రములు పైబడి కావస్తున్న తీసుకొన్న రుణాలపై మార్జిమని వారి అకౌంటు యందు రాకపోవడముతో ఆయా ప్రాంతాల చేనేత కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో మాస్టర్ వీవర్స్ అన్ సీజన్ కారణంగా నేసిన చీరకు సరిగా యజమానులు కూలి ఇవ్వకపోవడముతో కంతులు కట్టడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అయినను తీసుకున్న రుణాలకు నెలనెల కంతులు ఎన్నో ఇబ్బందులు పడి సక్రమముగా కడుతున్నారన్నారు. యస్.బి.ఐ. బ్యాంకుల ద్వారా మార్జిమని పడకపోవడముతో కష్టనష్టాలకు గురైవుతున్నారు. అంతేకాక 6% వడ్డీ కూడా పడకపోవడం దారణమైన పరిసిద్ధి. గతంలో యస్.బి.ఐ. బ్యాంకు రీజినల్ మేనేజర్ కి అర్జీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. యస్.బి.ఐ. బ్యాంకుల వారు నిర్లక్ష్యం వలన చేనేత కార్మికులు అవస్థలకు గురైవుతున్నారు అని పేర్కొన్నారు. తమరు ఇప్పటికైన జిల్లాలో వున్న పలు ప్రాంతాల యస్.బి.ఐ. బ్యాంకుల ద్వారా ముద్ర స్కీమ్ క్రింద తీసుకున్న రుణాలపై వెంటనే మార్జీమని ఇప్పించడానికి చర్యలు తీసుకొని చేనేత కార్మికులకు తగు న్యాయము చేయాలని కోరారు. 1. తాడిపత్రి మెయిన్ బ్రాంచ్లో 12 మంది నరసాపురం (పెద్దపప్పూరు మండలం), 2. తాడిపత్రి ఆర్.ఎఫ్. రోడ్ బ్రాంచ్లో 10 మంది చిన్న పడమల గ్రామ 3. నార్పల బ్రాంచ్ లో 15 మంది చాములూరు, నార్పల మండల 4. బుక్కరాయసముద్రం బ్రాంచ్ 17 మంది దయ్యలకుంట పల్లి గ్రామం 5. అనంతపురం, కళ్యాణదుర్గం రోడ్, ఎడిబి బ్రాంచ్ లో 16 మంది సిండికేట్ నగర్, వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఎర్రి స్వామి, కె.మల్లికార్జున,మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక వారోత్సవాలు

విశాలాంధ్ర-గుత్తి: ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షతన శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో పోటీలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం 10.30 గంటలకు జ్యోతి ప్రజ్వాళన కార్యక్రమం తో ప్రారంభమై నాట్య ప్రదర్శన మధ్యాహ్నం 3 వరకు కొనసాగింది. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, గుత్తి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మాకం శ్రీకాంత్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజ రావు, డాక్టర్ శాంతి ప్రియ, రిటైర్డ్ వార్డెన్ మల్లికార్జున, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి గుత్తి మండల కన్వీనర్ ఎం. వి. రమణ, విశ్రాంత పోస్టల్ ఉద్యోగి ఓబులేసు, యోగ మాస్టర్ కృష్ణయ్య, గుత్తి కోట గైడ్ రమేష్, శివ, కళాకారుడు జూనియర్ నాగేశ్వరావు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రపంచ పర్యటక దినోత్సవ వారోత్సవాల్లో, ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయ జీవన,కళలను ప్రోత్సహిస్తున్న విజయభాస్కర్ ను అభినందించారు. అన్ని స్కూళ్ల విద్యార్థులు డాన్స్ చేసి తమ టాలెంట్ నిరూపించుకున్నారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా ప్రైజులు అందజేశారు. ఆర్ ఆర్ డాన్స్ అకాడమీ ఈ పోటీల్లో గెలుపొందిన నాట్య బృంద లను ప్రకటించారు. జూనియర్ గ్రూప్ నుంచి కస్తూరిభాయ్ స్కూల్ మొదటి బహుమతి, మహర్షి స్కూల్ రెండవ బహుమతి ఆర్ ఆర్ అకాడమీ మూడవ బహుమతి, సీనియర్ గ్రూప్ నుండి మొదటి బహుమతి కేజీబీవీ స్కూల్ రెండవ బహుమతి, మూడవ బహుమతి ని గుడ్ షేపర్డ్ స్కూల్ గెలుపొందాయి. ఆర్ ఆర్ డాన్స్ అకాడమీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రస్తుత రోజుల్లో యువత భగత్ సింగ్ అడుగు జాడల్లో నడవాలని 30 వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున యువతకు సూచించారు. శనివారము పట్టణంలోని భగత్ సింగ్ నగర్ సచివాలయంలో భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ 23 ఏళ్లలోనే నా భూమి నాదేశం నాప్రజలు అని అనుకున్నాడు. అందుకోసమే ఆయన స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారితో పోరాటం చేసి ఉరి తీయబడ్డాడు. యువత 23 ఏళ్ల వయసుకే మత్తుకు బానిసై చెడ్డదారి పడుతున్నారు. కావున యువత భగత్ సింగ్ ని ఆదర్శం తీసుకొని ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్, శ్రీనివాసపురం, సంజీవ్ నగర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అమలు కాని హామీలతో దేవునిపై అసత్య ప్రచారాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: తెలుగుదేశం పార్టీ ఎన్నికల మునుపు అమలు కాని హామీలు ఇచ్చి వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు, సమన్వయకర్త పిడి రంగయ్య, ఆ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. శనివారం వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున కళ్యాణదుర్గంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చి 100 రోజుల పాలన తర్వాత వెంకటేశ్వర స్వామి నీ అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం చంద్రబాబుకు తగదన్నారు. హామీలను నెరవేర్చ లేమని సదుద్దేశంతోనే రాష్ట్రప్రజలను తప్పుదారి పట్టించేందుకే తిరుపతి లడ్డు ప్రస్తావన తెరమీదకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకీ హరి,అన్ని మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రవి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం కౌకుంట్లకి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవిని ఎస్సీ, ఎస్టీ డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించడంతో శనివారం ఆయన గుంతకల్లు ఆర్డీవో చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు మరియు వార్డు సభ్యులు ఎం.రామాంజనేయులు, తాజుద్దీన్, బి.గోపాల్, చాకలి గురు, రామకృష్ణ తదితరులు రవికి అభినందనలు తెలియజేశారు. నిత్యం దళిత హక్కుల కోసం కౌకుంట్ల రవి ఎన్నో పోరాటాలు నిర్వహించారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలం పెన్నాహొబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీవారిపల్లకి ఉత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలువు దీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రమేష్‌బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాకెట్ల లో వరల్డ్ రేబిస్ డే

విశాలాంధ్ర-ఉరవకొండ:రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రేబిస్ డే పై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మాట్లాడుతూ రేబిస్ వ్యాధి జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తుందని పిచ్చి కుక్క, పిల్లి, గుర్రం లాంటి జంతువులు కరవడం లేదా పుండ్ల పై నాకడం వలన రేబిస్ వైరస్ మనుషుల శరీరం లోకి ప్రవేశించి వ్యాధిని కలుగచేస్తుందని తెలిపారు. కావున కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సుబ్బునీటితో శుభ్రంగా కడిగి టించర్ తో చురక వేయాలని అంటి రేబిస్ వ్యాక్సిన్ వేయించాలని అలాగే విధి కుక్కలకు పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ వేయించాలని కుక్కలను పిల్లులకు దూరంగా ఉంచాలని కోరారు. వైద్య సిబ్బంది నాగరంగయ్య,షఫీ,స్వర్ణలత, సునీత కుమారి బాయి, మంగమ్మ, రాణి పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్నకు విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: నేమకల్లులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెకువ జామున సుప్రభాతసేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర, పూజలు నిర్వహించి వెండి కవచం విశేష పుష్పలంకరణ, చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. శనివారం సందర్భంగా భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెన్నహొబిలంలో వైసీపీ నాయకులు పూజలు

విశాలాంధ్ర-ఉరవకొండ: టీటీడీ దేవస్థానం లడ్డూ ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసి ప్రజలను కాపాడాలని కోరుతూ శనివారం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, మరియు వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ ఉద్యోగులను అభినందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుంతకల్ రెవెన్యూ డివిజన్ నుంచి 770 మంది రెడ్ క్రాస్ సభ్యులుగా చేరడం జరగగా, రెడ్ క్రాస్ సభ్యత్వంకు సంబంధించిన సభ్యత్వ రసీదులు, సభ్యత్వ రుసుము అక్షరాలా 1,85,900 రూపాయలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి చేతుల మీదుగా జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులకు గుంతకల్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి అందజేయడం జరిగింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్ కార్యకలాపాలను, సేవా కార్యక్రమాలను అనంతపురం జిల్లాలో బలోపేతం చేయాలని, దానికి అనుగుణముగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అందరు రెడ్ క్రాస్ లో సభ్యులుగా చేరాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు అయిన డాక్టర్ వినోద్ కుమార్.వి వారు ఇచ్చిన పిలుపు మేరకు గుంతకల్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 770 మంది రెవెన్యూ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవటం జరిగినది. ఇందులో గుత్తి సిడిపిఓ ద్వారా 439 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది. గుంతకల్లు డివిజన్ లో 331 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించి 3,20,150 రూపాయల చెక్కును ఆగస్టు నెల 7వ తేదీన జిల్లా కలెక్టర్ అందించడం జరగగా, శనివారం రోజు మిగిలిన 1,85,900 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులకు గుంతకల్లు ఆర్డీవో అందించారు. మొత్తం 369 మంది రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్లుకు, 401 మంది లైఫ్ అసోసియేట్ మెంబర్లుగా సభ్యత్వం నమోదు కావడం జరగగా, మొత్తం ఇప్పటివరకు 5,06,150 రూపాయలను రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందించడం జరిగింది. ఈ సందర్భముగా రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న గుంతకల్ ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ప్రత్యేకముగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీ ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోని బిసి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలిపారు. కాలనీలో సిసి రోడ్డుకు డ్రైనేజ్ కాలువకు 29 లక్షలు నిధులు మంజూరు కావడంతో ఆ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోకాలంగా రోడ్డు మీద మురుగునీరు పారుతున్నఈ కాలనీ ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నందున తక్షణమే ఈ సమస్యను పరిష్కరించామన్నారు డ్రైనేజీ సిసి రోడ్డు ని ఈ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వేణుగోపాల్ కాలనీ, కొండ సమీప కాలనీలో, విద్యుత్తు లైన్లో లేక పోవడంతో అక్కడ నివాస ముంటున్న కాలనీ ప్రజలు చీకటిలో ఇబ్బందులు పడుతున్నామని వేళా పాల లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీ ప్రజలు తెలిపారు సంబంధిత శాఖాధికారులకు త్వరగా ఈ సమస్యలు పరిష్కరించాలని వారు ఆదేశించారు. టీడీపీ ప్రభుత్వం హయాములేని ఆ కాలనీలో ఏర్పడ్డాయని వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ కాలనీల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఆ కాలనీలను మేము అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ గౌరవ పరిచారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐదేళ్లు సతి సమేతంగా పట్టు వస్త్రాలు ఎప్పుడు సమర్పించలేదన్నారు. ఆయన డిక్లరేషన్ కూడా ఎప్పుడిచ్చిన దాతలు లేవన్నారు. సనాతన సాంప్రదాయాలను నీరు కారుస్తున్నారన్నారు. వరద బాధితులకు మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నారాయణ రూ.50వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, మాజీ సర్పంచు మాణిక్యం, బాబా,నాయకులు రఘుపతి, వెంకట గారి పల్లి ప్రసాద్, శివప్రసాద్, వెంగప్ప, పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర-తనకల్లు: గత 4 రోజులు ఉండి నీటి సమస్యతో అవస్థలు పడుతున్న ప్రజలు గత నాలుగు రోజులుగా మంచినీటి సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనట్లు పలువురు మహిళలు వాపోతున్నారు. సంబంధించిన అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కుమ్మర పేట వాసులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సకాలంలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి శనివారం ఫ్రీహెూల్డ్ చేయబడిన మరియు రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22-ఎ నుండి ఫ్రీహెూల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిటి ప్రభంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,399.10 ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెూల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫ్రీ హెూల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్స్ జరిగిన 99.679 ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ఒకటో తేదీలోపు రిపోర్ట్ లను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పునఃపరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

సర్వసభ్య సమావేశంలో... వ్యవసాయధికారిణి తీరునె ఎండగట్టిన సభ్యులు

విశాలాంధ్ర-రోళ్ల: మండల స్థాయి అధికారులు హాజరుకాని సమావేశాలు ఎందుకు పెదుతున్నారని కింది స్థాయి అధికారులతో నిర్వహించే సమావేశంలో ఎలాంటి సమస్యలు పరిష్కారం కావడం లేదని సభ్యులు మండిపడ్డారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కవిత విజయరంగేగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ప్రతి సమావేశంలో మండల స్థాయి అధికారులు కాకుండా కిందిస్థాయి అధికారులు హాజరవుతున్నారని దీంతో సమావేశంలో చర్చించిన సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కావడం లేదని తెలిపారు.ఉదయం పూట మడకశిర నుంచి రోళ్ల అగళి వైపు బస్ లు లేని కారణంగా అటు ప్రయాణికులు ఇటు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఆర్.టి.సి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.డిపో మేనేజర్ సమావేశానికి వస్తే ప్రజల సమస్యలు తెలుస్తాయని ఆలా కాకుండా కండక్టర్ లను సమావేశానికి పంపి చేతులు దులుపుకొంటున్నారని సభ్యులు మండిపడ్డారు.వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి పై హెుట్టేబెట్టే సర్పంచ్ ప్రకాష్ తీవ్రంగా మండిపడ్డారు గత వారం హెుట్టేబెట్ట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వచ్చిన కూడా రైతులు రాలేకపోవడంతో రైతులను దురుసుగా ప్రవర్తించిందని ఎంతమంది సర్ది చెప్పిన వినలేదన్నారు.అదేవిధంగా సరఫరా చేస్తున్న సబ్సిడీ ఉలువలు మండల వ్యాప్తంగా ఎంతమంది రైతులు ఉన్నారో ఎంతమందికి సరఫరా సభ్యులు అని ఆరా తీయగా సమాధానం లేకపోవడంతో వ్యవసాయ అధికారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు బి.అనంతరాజు,ఎంపీడీవో ఆజాద్,ఈఓఆర్డి కృష్ణప్ప,ఏఎస్ఐ బాలాజీ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకుమార్,ఎంఈఓ శ్రీధర్,ఏపీఓ ఓబులప్ప,పంచాయతీ కార్యదర్శులు శ్రీనాథ్,రచన,పరమేష్, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవునితో ఆటలాడితే ఆ దేవుడే శిక్షిస్తాడు...మాజీ మంత్రి ఉషశ్రీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ చేయించారు మాజీ మంత్రీ ఉషశ్రీ,శనివారం ఉదయం పెనుకొండలోని జామీయ మసీదు వద్ద నుండి పాదయాత్ర చేసుకుంటు గుడీ వరకు వెళ్ళారు,అనంతరం వెంకటేశ్వరుడి గుడిలో ప్రత్యేక పుజలు చేయించారు,అనంతరం మీడియాతో మాట్లాడుతు తిరుపతి లడ్డు పై చంద్రబాబు అనచిత వ్యాఖ్యలు చేయడం పెద్ద డైవర్షన్ అని,తిరుమలకు మా నాయకుడు జగన్ వస్తే మీ బండారం బయట పడుతుందని,మా జగన్ ఎక్కడికి వస్తానన్న కూటమి ప్రభుత్వ సియం తో సహ నాయకులందరు ఎందు జంకుతున్నారు అంటు ప్రశ్నించారు ఉషశ్రీ దేవుని తో ఆటలాడితే దేవుడు శిక్షిస్తాడని కూటమి ప్రభుత్వము 100 రోజులలో చేసింది శూన్యము కావున చెప్పుకోవడానికి ఏమీ లేక చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి పై విరుచుకుపడ్డారు,ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర బోయ కార్పోరేషన్ ఛైర్మెన్ పొగాకు రాంచంద్ర ,పెనుకోండ,సోమందేపల్లి కన్వీనర్లు సుధాకర్ రెడ్డి,గజేంద్ర,రమాకాంత్ రెడ్డి,చల్లా సూర్యప్రకాష్ రెడ్డి,జయరెడ్డి,బోయ సునిల్,సోమందేపల్లి జెడ్పిటిసి అశోక్, టౌన్ కన్వీనర్ నరసింహులు, కొండల రాయుడు, చెన్నకేశవులు,కళ్యాణ్, తదితరులు పాల్గోన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మీద పంచాయతీలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలుపుల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో మీకు తెలుసా ఐ ఈ సి కాంపరింగ్ ఆన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై విద్యార్థులకు కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు గారు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ.ఆర్టీ మందులు, ఏపీ ఎస్ఎస్సి ఎస్ వ్యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, ఏఎన్ఎం అనసూయ, ఓ ఆర్ డబ్ల్యు ప్యారి, పి ఈ లు పాల్గొన్నారు.

జెసి ఆరోగ్యం కుదటపడాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం, సిఎస్ఐ చర్చ్, సిద్ది భాషా దర్గాలోనూ శనివారం తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులందరూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారందరూ త్వరగా కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తాడిపత్రి ప్రజల కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న జేసీ కుటుంబ సభ్యులు, తాడిపత్రి ప్రజల రక్షకుడైన జేసీ ప్రభాకర్ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తలారి అరుణ, జింక లక్ష్మీదేవి, మల్లికార్జున, సురేష్, విజయ్ కుమార్, రేష్మ పర్వీన్, అంజనమ్మ, షేక్షావలి, సునీత, బాబు, బషీర్ పాల్గొన్నారు.

స్మశాన వాటికకు దారేదీ..!

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని స్మశాన వాటికల స్థితిగతులపై మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ అధికారులకు వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కోనరోడ్డులోని స్మశాన వాటికకు దారి లేకుండా మొత్తం మట్టి కుప్పలతో మూసుకుపోయిందని, ఇలాంటి పరిస్థి తులపై మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్ తరపున తహసీల్దారు ప్రతాపరెడ్డి, పంచాయతీ ఈవో ఎర్రిస్వామి, సీఐ ఈరన్నలను కలసి వినతిపత్రం అందిచారు. ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చింతా నరసింహ, సాయివరపు నాగరాజు గాంధీజీ స్కూల్ రామమోహన్, హరిస్వామి, పోలిశెట్టి రామాంజి, ఉడుముల వెంకట రాముడు, బండారు ధనుంజయ,సకారే శంకరప్ప, మెటికల చెన్నయ్య, నిచ్చెన మెట్ల చంద్రశేఖర్, జొన్నల వెంకటేష్, టి లక్ష్మీకాంతమ్మ, పూజారి రాము, గుత్తి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ మారుతి కి టీడీపీ నాయకుల ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: మండల నూతన తహసిల్దార్‌గా జి.మారుతి బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు ఉత్తమరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, పార్టీ పార్లమెంట్ కార్యదర్శి ఎఫీషాప్ డీలర్ అజ్మతుల్లా,నిమ్మల శ్రీధర్, రాఘవనాయుడు కమ్మవారిపల్లి వెంకటేష్,మహేంద్ర, క్రిష్టప్ప పాల్గొన్నారు.

కాలుష్య ముప్పు.. పెను ప్రమాదం



విశాలాంధ్ర-జెఎన్టియుఏ: నిత్య జీవితంలో కాలుష్యం పెను ప్రమాదంగా మారుతూ ఉందని ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ డా.జి. మమత పేర్కొన్నారు. శనివారం ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛత హీసేవా క్యాంపెయిన్‌లో అనంత రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సేకరణ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. రైల్వే స్టేషన్ మాస్టర్ ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజానికి సేవచేసే గుణం అలవరుచుకోవాలని సూచించారు.చదువుతోనే కాకుండా సేవ కార్యక్రమాల్లోనూ విద్యార్థులు ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్.హరి కృష్ణ (హెల్త్ ఆఫీసర్), అడహాక్ సిబ్బంది నాగముని, శ్రీధర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

విశాలాంధ్ర-తనకల్లు: ఆటో డ్రైవర్ల అందరూ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని ఎస్సై గోపి సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయము ఎదురుగా శనివారం మండలంలోని ఆటో డ్రైవర్లందరిని సమావేశపరిచి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతా సూత్రాలను ఖచ్చితంగా పాటించాలని సూచించి, పరిమితికి మించి ప్రయాణికులను, ప్రతి డ్రైవర్ యూనిఫామ్ తో పాటు, అన్ని రకాల రికార్డులను కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆటోలకు సీరియల్ నంబర్లు ఇవ్వడమైనది. పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

భగవంతుడా వైసీపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆలయాల్లో పాప ప్రక్షాళన పేరుతో మతతత్వం లేని వారి మాటల విని ఆలయాలు అపవిత్రం చేశారని, వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వసుపు నీళ్లు చెల్లించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నెయ్యి కల్తీ ప్రపంచంలోనే చర్చనీయంశంగా మారిందని, పూజల పేరుతో జగన్మోహన్ రెడ్డి బూటకపులు డ్రామాలు వాడితే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకొని ఎప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రత్యర్థ్యాపం చేసుకోవాలనివారు పిలుపునిచ్చారు.

ఎస్వీఐటీలో స్వాగతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాప్తాడు:మండలంలోని హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్వాగతోత్సవ వేడుకలు 'ఫ్రెషర్స్ డే ఆరంభ్ -2024' ఘనంగా నిర్వహించామనికళాశాల కరస్పాండెంట్ వీ.బీ. ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవింద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ముందుకెళ్తే తే లక్ష్యాన్ని చేరుకొవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు సోదరభావంతో ఆహ్వానం పలికారు. కళాశాల ఎం డీ శ్రీ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్బి.విష్ణువర్ధన్ మాట్లాడుతు నైపుణ్యాలను పెంపోందించుకుంటేనే యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు ,ఈ కార్యక్రమం లో ఏ ఓ వి.వెంకటశివారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ డీ. మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.